సంపుటి: 1 | సంచిక: 142 | పేజీలు: 6 | వెల: 2/- www.yaadharthavaadhi.in బుధవారం, 21 డిసెంబర్ 2022
Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag



# మిల్లెట్ లంచ్

## పార్లమెంట్‌లో ప్రధానితో పాటు విపక్ష నేత ఖర్గే ఒకే టేబుల్‌పై భోజనం

**2023 సంవత్సరాన్ని అంతర్జాతీయ మిల్లెట్ల సంవత్సరంగా గుర్తించేందుకు సన్నాహాలు**



న్యూఢల్లీ,డి సెంబర్ 20(యదార్థవాది) భారత పార్లమెంట్ ఆవరణలో మంగళవారం మధ్యాహ్నం వినూత్న కార్యక్రమం జరిగింది. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో 'మిల్లెట్ ఓన్లీ లంచ్' కార్యక్రమాన్ని కేంద్రం ఏర్పాటు చేసింది. మిల్లెట్లతో తయారైన ప్రత్యేక వంటకాలను వడ్డించారు. '2023ని అంతర్జాతీయ మిల్లెట్ల సంవత్సరంగా గుర్తించేందుకు సిద్ధమవుతున్న తరుణంలో పార్లమెంటులో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి హాజరయ్యాను. మిల్లెట్ వంటకాలు వడ్డించారు. అన్ని పార్టీల నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషకరం' అని ప్రధాని నరేంద్ర మోడీ ట్వీట్ చేశారు. 2023ను అంతర్జాతీయ మిల్లెట్ సంవత్సరంగా ఐక్య రాజ్య సమితి ప్రకటించింది. ఈ క్రమంలో వీటి ప్రాధాన్యతను చాటిచెప్పడం, మిల్లెట్లకు ప్రచారం కల్పించాలనే ఉద్దేశంతో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్, వ్యవసాయ శాఖ మంత్రి నరేంద్ర తోమర్, రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్కర్ తో పాటు ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అధ్యక్షులు ఖర్గేలు ఒకే టేబుల్ పై కూర్చొని భోజనం చేశారు.

# కేసీఆర్‌తో పంజాబ్ సీఎం భేటీ



### తాజా రాజకీయాలపై చర్చ

హైదరాబాద్,డిసెంబర్20 (యదార్థవాది) ప్రగతిభవన్‌లో సీఎం కేసీఆర్‌తో పంజాబ్ సీఎం భగవంత్ మాన్ భేటీ అయ్యారు. పలు కార్యక్రమాల కోసం మంగళవారం హైదరాబాద్ కు వచ్చిన భగవంత్ మాన్ రెండు రాష్ట్రాల పరిస్థితులు, దేశ రాజకీయాలపై ప్రగతిభవన్‌లో చర్చించినట్లు సమాచారం.టీఆర్ఎస్ పార్టీ పేరును బీఆర్ఎస్ గా మార్చిన తర్వాత దేశ వ్యాప్తంగా దూకుడు పెంచాలని భావిస్తున్న కేసీఆర్ పంజాబ్ ముఖ్యమంత్రితో పలు విషయాలను చర్చించినట్లు తెలుస్తోంది. పార్టీలో ఉన్న ఎంపీలు, జాతీయ స్థాయిలో సంబంధాలున్న వారి మిగతా 4లో..

# ఏపీలో మహిళలపై పెరిగిన దాడులు

- లోక్ సభలో కేంద్రం వెల్లడి
- ఆత్మగౌరవానికి భంగం కేసుల్లో ఏపీ టాప్



**న్యూఢిల్లీ డిసెంబర్ 20 (యదార్థవాది)** ఏపీలో మహిళలపై దాడుల అంశంలో ఓ సభ్యుడు అడిగిన ప్రశ్నకు కేంద్రం లోక్ సభలో నేడు జవాబిచ్చింది. ఏపీలో మహిళలపై అఘాయిత్యాలు ప్రతి సంవత్సరం పెరుగుతున్నాయని వెల్లడించింది. మహిళల ఆత్మగౌరవానికి భంగం కేసుల్లో ఏపీదే అగ్రస్థానమని తెలిపింది. మహిళలపై జరుగుతున్న దాడుల్లో ఉత్తరప్రదేశ్, బీహార్ కంటే ఏపీలోనే అత్యధిక కేసులు చోటు చేసుకుంటున్నాయని కేంద్రం వివరించింది. 2018తో పోల్చితే దేశంలో అత్యాచారాలు, దాడులు పెరిగాయని వెల్లడించింది. ఏపీలో అత్యాచారాలు 22 శాతం, దాడులు 15 శాతం పెరిగాయని తెలిపింది. ఈ మేరకు లిఖితపూర్వకంగా వెల్లడించింది.



# సిరిసిల్ల కిడ్నాప్.. పెళ్లితో సుఖాంతం

- షాలిని కిడ్నాప్.. ఆమెను తీసుకెళ్లిన ప్రియుడు
- పెళ్లి చేసుకున్న వీడియో విడుదల చేసిన షాలిని

సిరిసిల్ల డిసెంబర్ 25 (యదార్థవాది) తెలంగాణలోని సిరిసిల్ల జిల్లాలో ఈ తెల్లవారుజామున కారులో వచ్చిన నలుగురు యువకులు షాలిని అనే యువతిని కిడ్నాప్ చేసిన వ్యవహారం కలకలం రేపిన సంగతి తెలిసిందే. యువతి తండ్రిని తోసేసి ఆమెను కారులో తీసుకెళ్లారు. ఈ ఘటన సీసీ కెమెరాల్లో రికార్డ్ అయింది. ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని మన్నెగూడలో ఈ ఘటన జరిగింది. అయితే ఈ మిగతా 4లో..





బోయిని పల్లి, డిసెంబర్ 20 (యదార్థవాది) : రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని నీలోజిపల్లి గ్రామంలో బారాస పార్టీ అభ్యర్థి కొట్టెపల్లి సుధాకర్‌కు మద్దతుగా సెస్ ఎలక్షన్ ప్రచారం నిర్వహిస్తున్న చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు అదే గ్రామానికి చెందిన వొల్లాల శ్రీనివాస్ అనే మానసిక వికలాంగుడు పెన్షన్ రావడం లేదని తెలుపగా వెంటనే అధికారులకు ఫోన్ చేసి వొల్లాల శ్రీనివాస్‌కు వెంటనే పెన్షన్ వచ్చేలా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా వొల్లాల శ్రీనివాస్ ఎమ్మెల్యే రవిశంకర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఉచిత నేత్ర వైద్య శిబిరం

**- నందికంటి**



**మల్కాజిగిరి, డిసెంబర్ 20 (యదార్థవాది) :** ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ సూచించారు. మంగళవారం నందికంటి శ్రావణ్ కుమార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి బిజెఆర్ నగర్ లోని బాబూ జగజ్జీవన్ రాం నగర్ కమ్యూనిటీ హాల్ వద్ద నిర్వహించారు. ఈ శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం నందికంటి శ్రీధర్ మాట్లాడుతూ పేదలకు ఉపయోగపడే ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను విరివిగా నిర్వహించాలని చెప్పారు. ఈ శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి వైద్యులు సూచించిన మేరకు ఉచితంగా కంటి అద్దాలు అందజేస్తామని, అవసరమైన వారికి శస్త్రచికిత్సలు కూడా చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు లింగారెడ్డి, ఉమేష్ సింగ్, ఆంథోని, బుచ్చిబాబు, దాసరి శ్యామ్ రావు, మాజీద్, యాదగిరి, బి కే శ్రీనివాస్, వేణుగోపాల్, గుత్తి రాంచందర్, పూర్ణచందర్, వి.శ్రీనివాస్ గౌడ్, సూర్యప్రకాష్, వెంకటేష్ యాదవ్, జీవన్ రెడ్డి, గఫూర్, సంతోష్ ముదిరాజ్, వినోద్ యాదవ్, యం.ఆర్.శ్రీనివాస్ యాదవ్, కుట్టి శ్రీనివాస్, రహీముద్దీన్, సానాది శంకర్, మణికంఠ, వాయిద్, రోజారమణి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి ఎర్రబెల్లి..



**పాలకుర్తి, డిసెంబర్ 20 (యదార్థవాది) :** జనగామ జిల్లా పాలకుర్తి మండలకేంద్రంలోని బషారత్ గార్డెన్స్‌లో శ్రీపాద అంజమ్మ-ఉప్పలాచారి దంపతుల కుమారుడు పాలకుర్తి నియోజకవర్గం సోమేశ్వర చారి-కృష్ణ శ్రీ దంపతుల వివాహానికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై నూతన వధూవరులకు ఆశీర్వదించారు. దంపతులకు కొత్త బట్టలు పెట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రిని శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో భారాస మండలాధ్యక్షులు పసునూరి నవీన్ కుమార్, జెడ్పిటిసి పుస్కూరి శ్రీనివాసరావు, సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, కేయు జేఏసీ వైస్‌చైర్మన్ మేడారపు సుధాకర్, భారాసముఖ్యనాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రద్ధాంజలి ఘటించిన ధనసరి సూర్య



**పినపాక, డిసెంబర్ 20 (యదార్థవాది) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం గడ్డంపల్లి గ్రామానికి చెందిన సోలం రమణ గుండె పోటు కారణంగా మరణించిన విషయం తెలుసుకుని కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క కుమారుడు ధనసరి సూర్య వారి నివాసానికి వెళ్లి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పినపాక మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పొనుగోటి చందర్ రావు యన్.యస్.యు.ఐ జిల్లా నాయకులు అరిఫ్ యువజన నాయకులు చంద వరప్రసాద్ మణుగూరు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రసమల్ల నాగరాజు మహిళ నాయకురాలు గొంది రాధ యువజన నాయకులు కట్టం సాయి మాటూరి ప్రవీణ్ కొమరం చంటి పడిగ సాయి కుమార్ సొలం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి, మేయర్ జక్క వెంకట్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్‌లు హాజరయ్యారు. మంత్రి మల్లారెడ్డి చేతుల మీదుగా క్రిస్మస్ కానుకలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా కానుకలను అందిస్తుందని, ప్రతి మతాన్ని సమానంగా చూస్తూ వారి వారి పండుగలను ఘనంగా నిర్వహించుకునేలా ఏర్పాట్లు చేస్తుందని అన్నారు. హైదరాబాద్ భిన్న మతాలకు వేదిక అని, ప్రతి మతానికి వారి వారి పండగలకు కానుకలు అందించడం గత ఎనిమిది సంవత్సరాలుగా చేస్తున్నామన్నారు. దేశంలో మరే ఇతర రాష్ట్రంలో లేని విధంగా కేవలం తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే ఈ రకమైన సాంప్రదాయం కొనసాగుతూ వస్తుంది. పండగ పూట పేదవాడు సంతోషంగా ఉండేలా చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ అభిమతం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, 26 వ డివిజన్ కార్పొరేటర్ పప్పుల రాజేశ్వరి అంజి రెడ్డి, పిఎంసి కమిషనర్ పి.రామకృష్ణ రావు, కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, తెరాస సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు, చర్చి ఫాస్టర్స్, క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

# చెన్నమనేనికి ఆలయ ఉద్యోగుల సన్మానం



**వేములవాడ, డిసెంబర్ 20 (యదార్థవాది) :** రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ రాజన్న ఆలయ ఉద్యోగుల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, ఉద్యోగులకు అండగా ఉన్న వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబును ఆలయ ఉద్యోగుల సంఘం తరపున ఉప్పుగడ్డ లోని యూనియన్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంకెపల్లి హరికిషన్ ఎమ్మెల్యే ను శాలువతో సన్మానించారు. ఆలయ ఉద్యోగుల గౌరవ అధ్యక్షులు సిరిగిరి శ్రీరాములు ఆలయ ఉద్యోగులకు సంబంధించి ప్రమోషన్లు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల పి ఆర్ సి అమలు పెండింగ్ లో ఉన్నదని, ఇతర సమస్యల గురించి తెలిజేయగా ఎమ్మెల్యే రమేష్ బాబు సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఆలయ ఉద్యోగులందరూ ఎమ్మెల్యే రమేష్ బాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీఓ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉపాధ్యాయుల చంద్ర శేఖర్, రాజన్న ఆలయ ఉద్యోగుల యూనియన్ కార్యదర్శి కూరగాయల శ్రీనివాస్ తిరుపతి రావు, నక్క తిరుపతి, ఎడ్ల శివ, గుమ్మి పవన్, గోలి శ్రీనివాస్, డి.శేఖర్, శ్యామ్, సంకెపల్లి పవన్, తమ్మలి వెంకన్న, రాజశేఖర్, నటరాజ్, తమ్మలి భీమన్న, చంద్ర గిరి శరత్, గోపన్నగారి చందు, ఆంజనేయ శర్మ, వరి నర్సయ్య, అరుణ్, ఎల్. రాజేందర్ తో పాటుగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ సంస్థలతో పరిశోధనలను నిర్వహించాలి




**రాజేంద్రనగర్, డిసెంబర్ 20 (యదార్థవాది) :** ఇండియన్ సొసైటీ ఆఫ్ జెనిటిక్స్ అండ్ ప్లాంట్ బ్రీడింగ్ - హైదరాబాద్ చాప్టర్ వారు నూతన సస్యప్రజనన పద్ధతులు, వాటి ప్రయోజనాల పైన ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో చర్చా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ అంతర్జాతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థలకు చెందిన శాస్త్రవేత్తలు ప్రైవేటు సంస్థలు పాల్గొని వివిధ పంటలలో అవలంబిస్తున్న నూతన సస్య ప్రజనన విధానాలైన జీనోమ్ ఎడిటింగ్ బయోటెక్నాలజీ పద్ధతులను ఉపయోగించి మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనువైననూతన వంగడాలనుఎలా రూపొందించాలో చర్చించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్.ఎస్.సుధీర్‌కుమార్ మాట్లాడుతూ శాస్త్రవేత్తలు తప్పనిసరిగా ఆధునిక పద్ధతులను ఉపయోగించి పరిశోధనలు నిర్వహించాలన్నారు. పరిశోధనా సంచాలకులు డాక్టర్ ఆర్.జగదీశ్వర్ మాట్లాడుతూ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏర్పడిన తర్వాత వివిధ పంటలలో అధిక దిగుబడి నిచ్చే అనేక రకాలను రూపొందించడం జరిగిందని తెలిపారు. శాస్త్రవేత్తలు దేశవ్యాప్తంగా అందుబాటులో ఉన్న అనేక జాతీయఅంతర్జాతీయ పరిశోధనా సంస్థలతో సంయుక్తంగా పరిశోధనలను నిర్వహించాలని తద్వారావివిధ నూతనపరిజ్ఞానాలకు సంబంధించిన అవగాహన శాస్త్రవేత్తలకు కలుగుతుందనితెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్ ఆఫ్ అగ్రికల్చర్ డాక్టర్.సీమ జాతీయ పరిశోధనా సంస్థకు చెందిన శాస్త్రవేత్తలు డాక్టర్ ఎస్.వీ.సాయిప్రసాద్ డాక్టర్ ఎస్.కే మంగ్రూతియా ఇక్రిశాట్ రీసర్చ్ ప్రోగ్రాం డైరెక్టర్ డాక్టర్ సీన్‌మేస్ వేరుశనగ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ పీ.జెనీల డాక్టర్ ఏస్.కే బన్సాల్ సెక్రటరీ నాస్ పాల్గొని నూతన సస్య ప్రజననా పద్ధతుల పైన అవగాహన కల్పించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్ర తూకాల్లో మోసం



**మణుగూరు, డిసెంబర్ 20 (యదార్థవాది) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం, సీతారాంపురం ధాన్యం కొనుగోలు కేంద్రం తూకాల్లో అవకతవకలు జరుగుతున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు గాదె కేశవరెడ్డి మాట్లాడుతూ ఇప్పటివరకు సీతారాంపురం ధాన్యం కొనుగోలు కేంద్రం నుండి 6లారీల ధాన్యాన్ని కాటాలు పెట్టి పంపించడం జరిగిందన్నారు. ప్రతి 40 కేజీల బస్తాకు రెండు కేజీల చొప్పున అధికంగా పెట్టి రైతుని మోసం చేస్తున్నారన్నారు. మోసాన్ని గమనించిన రైతులు మంగళవారం రోడ్డు పైన ధర్నా చేయడం జరిగిందని, ఇప్పటి వరకు పంపించిన ధాన్యంకి సంబంధించిన రైతులకు అదనంగా పెట్టినరెండు కేజీల డబ్బులు వారి అకౌంట్లో జమ చేయాలని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేశారు. అంతేకాకుండా 1001 రకం దాన్యం కూడా కొనుగోలు చేయాలని ఒక రైతు గరిష్టంగా రెండు లక్షల వరకే ధాన్యాన్ని అమ్మాలడం సరికాదన్నారు. ఆధార్ లింక్ కానటువంటి రైతులు పట్టా భూమి లేనటువంటి రైతులు కౌలు రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని వెల్లడించారు. కొనుగోలు కేంద్రానికి వచ్చిన ప్రతిగింజను ఆంక్షలు లేకుండా కొనుగోలు చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దనసరి సూర్య అశ్వాపురం మండలం కాంగ్రెస్ అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య రాసాల రామయ్య యూత్ కాంగ్రెస్ నాయకులు బొల్లినేని సురేష్ చందా వరప్రసాద్ యాకయ్య వెంకటేశ్వర్లు రైతులు వెంకట్ రెడ్డి వెంకయ్య యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## (ఏ.ఐ.ఎస్.బీ) నిజామాబాద్ జిల్లా కన్వీనర్ గా గజానంద్ నియామకం



**నిజామాబాదు, డిసెంబర్20 (యదార్థవాది) :** ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అనుబంధ విద్యార్థి సంఘాం (ఏ.ఐ.ఎస్.బీ) ఆల్ ఇండియా స్టూడెంట్ బ్లాక్ నిజామాబాద్ జిల్లా కన్వీనర్ గా గజానందును నియమిస్తు ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి రాజుగౌడ్ మంగళవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గోళ్ళపల్లి రాజు గౌడ్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో పార్టీ, అదేవిధంగా విద్యార్థి సంఘాం నియమ నిబంధనలకు లోబడి పని చేయాలని, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం బలమైన ఉద్యమాలు నిర్వహించాలని, జిల్లాలో విద్యార్థి సంఘాన్ని నిర్మాణ పరంగా బలోపేతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా నూతనంగా జిల్లా కన్వీనర్‌గా నియామకమైన గజానంద్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో విద్యార్థి సంఘానికి జిల్లా కన్వీనర్‌గా నియమించిన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజుగౌడ్ గారికి ధన్యవాదాలు తెలిపారు. రాబోయే కాలంలో నిజామాబాద్ జిల్లాలో విద్యార్థి సంఘాన్ని బలోపేతం చేయడానికి స్కూల్ వారిగా కళాశాలల వారీగా వివిధ మండలాలలో కమిటీలను వేస్తూ నిర్మాణపరంగా విద్యార్థి సంఘాన్ని బలోపేతం చేస్తానని ఆయన తెలిపారు.

# ఖమ్మం సభను విజయవంతం చేయండి

**టిడిపి జిల్లా అధ్యక్షులు కొండపల్లి రాంచందర్ రావు**



**గార్ల, డిసెంబర్ 20 (యదార్థవాది) :** ఖమ్మం జిల్లా కేంద్రంలో నిర్వహించే తెలంగాణ తెలుగుదేశం పార్టీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని టిడిపి పార్టీ జిల్లా అధ్యక్షులు కొండపల్లి రాంచందర్ రావు అన్నారు. మంగళవారం గార్ల మండల కేంద్రంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షులు యలమ రెడ్డి కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారం చేపట్టి ఎనిమిదేళ్లు పూర్తయినా ప్రజల కు ఇచ్చిన హామిలను అమలు చేయలేదని త్వరలోనే కేసీఆర్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారన్నారు దళిత, గిరిజనులకు మూడు ఎకరాల భూమి, రైతులకు లక్ష రూపాయలు రుణమాఫీ, డబుల్ బెడ్ రూం. కేజీటూ పీజీ ఉచిత విద్య లాంటి పథకాలను కేసీఆర్ ప్రభుత్వం అమలు చేయలేక పేదలను మోసం చేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి మంచి భవిష్యత్తు ఉందని పార్టీని బలోపేతం చేసే చర్యల్లో భాగంగానే ఖమ్మం జిల్లా కేంద్రంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తొలి భారీ బహిరంగ సభకు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని ఈ భారీ బహిరంగ సభకు టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు అజ్మీర రాజు నాయక్ దేవినేని శ్రీనివాస్ ఎండి ఇమామ్ ప్రేమ్ చందర్ వ్యాస్ మండల నాయకులు కృష్ణారెడ్డి కొత్త కోటేశ్వరరావు పిఏసిఎస్ మాజీ చైర్మన్ పరుచూరి సుజ్ఞాన ప్రసాద్ శివాజీ దశరథ్ జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కత్తి సత్యం పిడమర్తి రమేష్ రాజా సురేష్ గురువయ్య మహిళ నాయకురాలు కాసింబి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



రెడ్డి అన్నారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్ గుల్ జిల్లా పరిషత్ పాఠశాలను మేయర్ చిగిరింత పారిజాత నర్సింహ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యా ప్రమాణాలను ఉపాధ్యాయుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. అనంతరం మధ్యాహ్నం బోజనాన్ని, మరుగుదొడ్లు పరిశీలించారు. నాణ్యతతో కూడిన భోజనం పిల్లలకు అందజేయాలని అధికారులకు సూచించారు. మరుగుదొడ్ల విషయంలో ప్రత్యేక చొరవ తీసుకొని అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. విద్యాశాఖ నుండి సహకారం ఉన్నా లేకపోయినా కార్పొరేషన్ తరపున సహకారం తప్పక ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, గూడెపు ఇంద్రసేన, తోట శ్రీధర్ రెడ్డి, ఏఈఈ రాంప్రసాద్ రెడ్డి, పెద్దబావి వెంకట్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుబాన్ యాదవ్, వరుణ్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాల రహదారి పనులలో పురోగతి కన్పించాలి

**జిల్లా కలెక్టర్ శశాంక**



**మహబూబాబాద్, డిసెంబర్ 20 (యదార్థవాది) :** మెడికల్ కళాశాల రహదారి పనులలో పురోగతి కన్పించాలని జిల్లా కలెక్టరు శశాంక ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాల రహదారి పనులు, సుందరీకరణ పనులను అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్, ఇంజనీరింగ్ అధికారులతో సందర్శించి పరిశీలించారు. రహదారి నిర్మాణాన్ని పరిశీలిస్తూ బ్లాస్టింగ్ పనులు వేగవంతం చేయాలన్నారు. పనులలో జాప్యం తగదని, నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలన్నారు. రోజువారీగా ప్రగతి చూపాలన్నారు. పనులలో నాణ్యతను పరిశీలించాలన్నారు. మెడికల్ కళాశాల ప్లాంటేషన్ పరిశీలిస్తూ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అందమైన పూలమొక్కలు నాటింప జేయాలన్నారు. కళాశాలను ఎటువైపు నుండి చూసినా గ్రీనరీతో అందంగా కన్పించాలన్నారు. గార్డెన్ పనులు పరిశీలిస్తూ పచ్చదనం కనిపించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడ ఏ మొక్కలు నాటాలన్నది సూచిస్తూ, మెడికల్ ప్లాంట్స్ కొరకు స్థలాన్ని కేటాయించుకొని పెంపకం చేపట్టాలన్నారు. కళాశాలకు వచ్చే రహదారిలో గుల్ మోహర్ మొక్కలను నాటింప చేయాలన్నారు. అనంతరం సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయాన్ని సందర్శించి మీటింగ్ హాల్, కలెక్టర్ ఛాంబర్ లో జరుగుతున్న పనులు పరిశీలించారు. పెయింటింగ్ పనులలో నాణ్యత కనిపించాలన్నారు. కలెక్టర్ వెంట రహదారులు, భవనముల శాఖ అధికారి తానేశ్వర్, ఉద్యాన శాఖ అధికారి సూర్యనారాయణ, మున్సిపల్ కమీషనర్ ప్రసన్న రాణి, తహసీల్దార్ నాగభవాని తదితరులు ఉన్నారు.

## అందాల నటుడు హరనాథ్ కూతురు హఠాన్మరణం



**హైదరాబాద్, డిసెంబర్ 20 (యదార్థవాది) :** ప్రముఖ నిర్మాత జి.వి.జి.రాజు సతీమణి పద్మజా రాజు మంగళవారం మధ్యాహ్నం గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. ఆమె వయసు54 సంవత్సరాలు. ఇద్దరు కుమారులు ఉన్నారు. నాటి తరం అందాల హీరో హరనాథ్ కు పద్మజా రాజు కూతురు. ఆమె అన్న శ్రీనివాసరాజు కూడా నిర్మాతనే. పద్మజారాజు భర్త జి.వి.జి.రాజు, పవన్ కళ్యాణ్ హీరోగా "గోకులంలో సీత, తొలిప్రేమ" వంటి చిత్రాలు నిర్మించారు. ఆయన శేఖర్ కమ్ముల దర్శకత్వంలో 'గోదావరి' చిత్రం కూడా తెరకెక్కించారు. ఇటీవల పద్మజారాజు తన తండ్రి హరనాథ్ గురించి 'అందాలనటుడు' పేరుతో ఓ పుస్తకం వెలుగులోకి తెచ్చారు. ఆ పుస్తకాన్ని నటశేఖర కృష్ణ చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ నేపథ్యంలో పద్మజా రాజు 'ఎన్.టి.వి- ఎంటర్‌టైన్ మెంట్'తోనూ ముచ్చటించారు. ఈ సందర్భంగా త్వరలోనే తన కుమారుల్లో ఒకరు నిర్మాతగా పరిచయం కానున్నారనీ ఆమె తెలిపారు. వచ్చే యేడాది తన తనయుణ్ణి నిర్మాతగా పరిచయం చేసే ప్రయత్నాల్లోనే పద్మజ, ఆమె భర్త జి.వి.జి.రాజు ఉండగానే ఆమె హఠాన్మరణం చెందడం విచారకరం. ఆమె ఆత్మకు శాంతి చేకూరి, జీవీజీ రాజు, ఆయన కుమారులకు మనో ధైర్యం లభించాలని పలువురు సినీ ప్రముఖులు అభిలషించారు.

## రేపటి నుంచే కేసీఆర్ న్యూట్రీషన్ కిట్లు

- గర్భిణులకు పంపిణీ చేయనున్న తెలంగాణ ప్రభుత్వం
- రూ.50కోట్లతో గర్భిణులకు వరంగా మరో అద్భుత పథకం



**పినపాక డిసెంబర్ 20 (యదార్థవాది) :** మాతా శిశు సంరక్షణకు పెద్ద పీట వేస్తున్న తెలంగాణ ప్రభుత్వం మరో విప్లవాత్మకమైన పథకానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలో ఇప్పటికే ప్రారంభించిన కేసీఆర్ కిట్ సూపర్ హిట్ కాగా, ఇదే స్ఫూర్తితో కేసీఆర్ న్యూట్రీషన్ కిట్లకు రూపకల్పన చేసింది. అత్యధికంగా ఎనీమియా (రక్త హీనత) ప్రభావం ఉన్న 9 జిల్లాలు ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల్, కామారెడ్డి, కుమ్రంభీం ఆసిఫాబాద్, ములుగు, నాగర్ కర్నూల్, వికారాబాద్ లలో ఈ కిట్లను ప్రభుత్వం పంపిణీ చేస్తుంది. ప్రోటీన్స్, మినరల్స్, విటమిన్స్ లను పోషకాహారం ద్వారా అందించి రక్త హీనత తగ్గించడం, హీమోగ్లోబిన్ శాతం పెంచడం న్యూట్రీషన్ కిట్ల లక్ష్యం. ఇందులో భాగంగా ఒక్కో కిట్‌కు రూ.1962 తో రూపొందించి, కిట్లను తెలంగాణ ప్రభుత్వం పంపిణీ చేస్తున్నది. ఈ కార్యక్రమంలో భాగంగా పినపాక మండలంలో జానంపేట, పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పినపాక ఎంపీపీ గుమ్మడి గాంధీ చేతుల మీదుగా పంపిణీ చేయనున్నారని డాక్టర్లు శివకుమార్, వెంకటేశ్వర్లు తెలియజేశారు.

# నోరు అదుపులో పెట్టుకో శంకర్ నాయక్

- పొదెం వీరయ్య పేరు పలికే అర్హత కూడా లేదు నీకు
- ఎమ్మెల్యే పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్ పార్టీ



**మణుగూరు, డిసెంబర్ 20 (యదార్థవాది) :** మణుగూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు పీరినాకి నవీన్ అధ్యక్షతన మంగళవారం ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా టీపీసీసీ సభ్యులు, పినపాక నియోజకవర్గ కన్వీనర్ డాక్టర్ చందా సంతోష్ కుమార్ హాజరయ్యారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుమాలిన పని అన్నారు. నిబద్ధత,నిజాయితీ, నిస్వార్థంతో జిల్లాలో పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చిన ఘనత అయినదని, కాంగ్రెస్ పార్టీలో పుట్టి కాంగ్రెస్ పార్టీలో పెరిగి కాంగ్రెస్ లో కొనసాగుతున్న గొప్ప వ్యక్తి వీరన్న అన్నారు. ఆ పార్టీలు ఈ పార్టీలు మారే మీరా విమర్శించేది అంటూ ధ్వజమెత్తారు. 2018 ఎలక్షన్ లో బీఎస్పీ పార్టీ తరఫున పోటీ చేసిన మీరు 2022 కు నీతులు వల్లించడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. అదే డీసీసీ సహకారం తో వెంకటాపురం లో ఇసుక అమ్ముకున్నప్పుడు ఏమైంది మీ జ్ఞానం. దొంగే దొంగ దొంగ అన్నట్టు ఉంది మీ టీం అంటూ ఎద్దేవా చేశారు. మణుగూరు మాజీ మండల అధ్యక్షుడి లీలలు బొమ్మ తుపాకి దందాలు, అధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు తో మంతనాలు చేస్తే అవేమీ పార్టీనీ నాశనం చేసేటివి కావా మీ దృష్టిలో వారి దోపిడి చిట్టాలు తెలిసి వారితో మమేకమై ప్రెస్ మీట్లు పెట్టడంలో మీ అంతర్యం ఏమిటి అధికార పార్టీ దగ్గర కాంట్రాక్ట్ మాట్లాడుకున్నారా జిల్లాలో కాంగ్రెస్ పార్టీ గెలవనీయకుండా జిల్లా అధ్యక్షులు డిస్టర్బ్ చేయాలనే ఉద్దేశంతో మీ అడుగులు ఉన్నాయని జిల్లా ప్రజలకు జిల్లా కార్యకర్తలకు అర్థం అవుతుందన్నారు. అయిన వీరన్న పైసలకు అమ్ముడు పోయే వ్యక్తి కాదనేది యావత్ తెలంగాణ రాష్ట్రం మొత్తం తెలుసన్నారు. పూటకు ఒక పార్టీ మారుతూ బ్లాక్ మెయిల్ చేస్తూ రాజకీయం చేసేది నువ్వు అనేది జిల్లా లో ఉన్న అన్ని నియోజకవర్గల ప్రజలు కు తెలుసు అనవసరం గా నోరుపారేసుకుంటే ఊరుకునేది లేదు అంటూ మండి పడ్డారు.భూ దందాలు, కబ్జాలు, తుపాకీ బెదిరింపులు, వివిధ రకాల పార్టీ కండువాలతో ఉన్న అన్ని సాక్ష్యాలతో నిరూపిస్తాం సిద్ధమేనా ఎప్పుడు ఒక్కరికే పదవులు ఉండాలి, ఇంకొక్కరికి అవకాశం ఇవ్వకూడదు అనే మీ భావన చూస్తూ ఉంటే అర్థం అవుతుంది మీరు ఏ స్థాయి నాయకులు అని ఇది అంత ఒకకొవర్ట్ ముఠా అని అర్థం అవుతుందన్నారు. డీసీసీ నాయకత్వంలో ఐదు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ గెలుపు కాయం అని అధికార పార్టీ 100 కోట్ల ఆఫర్ ఇచ్చిన అమ్ముడు పోనీ వ్యక్తి వీరన్న అన్నారు.నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ కోఆర్డినేటర్ కాటబోయినా నాగేశ్వరరావు, నియోజక వర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం సుధాకర్ రెడ్డి, నియోజకవర్గ యువజన ఉపాధ్యక్షులు కోర్స ఆనంద్, పినపాక మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం, కరకగూడెం మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, ఎస్.టి సెల్ అధ్యక్షులు కొమరం రామ్మూర్తి, మహిళా అధ్యక్షురాలు కూరపాటీ సౌజన్య, జిల్లా మహిళా కార్మిక శాఖ అధ్యక్షురాలు బోగినేని వరలక్ష్మి, మండల ఉపాధ్యక్షులు సాధినేని గోవర్ధన్, పినపాక మండల నాయకులు పొనుగోటీ చందర్ రావు, యువజన నాయకులు సోలం శివ, సోలం లక్ష్మి నారాయణ, సోషల్ మీడియా వారియర్స్ సయ్యద్ ఉమర్, అచ్చ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని పచ్చ తోరణంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయా

### ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు



**గోకవరం, డిసెంబర్ 20 (యదార్థవాది)** తూర్పుగోదావరి జిల్లా గోకవరంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా జగనన్న పచ్చతోరణం కార్యక్రమంలో భాగంగా రాజమండ్రి అటవీ డివిజన్ అధికారి ఆదేశాల మేరకు గోకవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల పరిషత్ అధ్యక్షురాలు సుంకర శ్రీవల్లి వీరబాబు అధ్యక్షతన మొక్కల నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు విరివిరిగా నాటి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడున్నర ఏళ్లలో సంక్షేమ సీఎంగా అఖిల భారత స్థాయిలోనే సీఎం జగన్మోహన్ రెడ్డి పేరు పొందారని అన్నారు. సీఎం జగన్ అమలు చేస్తున్న పథకాలు జాతీయ స్థాయిలోనే ఒక చర్చకి వచ్చి అన్ని పార్టీలు చర్చించుకోవడం ప్రారంభించాయన్నారు. అటవీ సెక్షన్ అధికారి పి.వెంకట్రావు మాట్లాడుతూ ప్రతిఒక్కరు రాష్ట్ర ప్రభుత్వం పిలుపుమేరకు రాష్ట్ర భూభాగంలో 33 శాతం మేర అటవీ అభివృద్ధి చెందడంలో కృషి చేయాలని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిక్షించాలని పిలుపునిచ్చారు. స్కూల్ ప్రాంగణంలో ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా సుమారు 50 మొక్కలు నాటించారు ఈ కార్యక్రమంలో వైయస్సార్ నాయకులు సుంకర వీరబాబు, స్కూల్ చైర్మన్ కణితి శ్రీనివాస్, ఎంపీడీవో కె ఎస్ ఎన్ మూర్తి, పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాసరావు, అబ్రహం, అటవీ సిబ్బంది కామేశ్వరరావు, అరుణ శ్రీ, రాజా రమేష్, స్కూల్ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## హిమగిరి కాలనీ వాసులకు బీఎస్పీ హామీ



**మేడిపల్లి, డిసెంబర్ 20 (యదార్థవాది) :** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ చెంగిచెర్ల పరిధిలోని బహుజన్ సమాజ్ పార్టీ ప్రజా సమస్యల పరిష్కారం కోసం తీసొకొచ్చిన, మై బిఎస్పి ఇన్, వెబ్సైట్కి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడ్చల్ అసెంబ్లీ పరిధిలోని హిమగిరి కాలనీ వాసులు పిర్యాదులు పంపారు. వచ్చిన కంప్లెయింట్కి స్పందించిన జిల్లా అధ్యక్షుడు బానోత్ రవీందర్ నాయక్ మంగళవారం బోడుప్పల్ కార్పొరేషన్ అధ్యక్షులు ఎర్రమైసి ప్రశాంత్తో కలిసి చెంగిచెర్ల హిమగిరి కాలనీలో పర్యటించారు. డ్రైనేజీ సమస్య గురించి తెలుసుకొని హిమగిరి కాలనీ వాసులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కాలనీవాసులు డ్రైనేజి సమస్యతో పడుతున్న ఇబ్బందులు బీఎస్పీ నాయకుల కు చెప్పుకున్నారు. హిమగిరి కాలనికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, లేకుండాలే అవుట్ చేసి ఇప్పుడు, డ్రైనేజీ ఔట్ ఫుట్, లేక కాలనీలోని ఒక పక్కన భారీ గుంత తీసి అందులో నుండి బయటకి మోటార్ల ద్వారా పంపిస్తున్నామని ఒక్కొక్కసారి కరెంట్ పోయిన బోర్ పనిచేయకపోయినా డ్రైనేజి నిండి ఇంటి ముందు కాలనీ రోడ్డు పై ప్రవహిస్తుందని దీనివల్ల అనారోగ్యం పాలవుతున్నామని తెలిపారు. కాలనీలో బయటకు వెళ్లాలంటే చాల ఇబ్బందిగా వున్నదని, కాలనీ వాసులు మొరపెట్టుకున్నారు. డ్రైనేజీ వ్యవస్థ లేకుండా, లే అవుట్ చేసిన బిల్డర్ బాధ్యత వహిస్తారా లేక డ్రైనేజీ వ్యవస్థ లేకున్నా,లే అవుట్ కి పర్మిషన్ ఇచ్చిన మున్సిపల్ అధికారులు బాధ్యత వహిస్తారా అని ప్రశ్నించారు. బీఎస్పీ నాయకులు సమస్య పరిష్కారం కోసం అండగా ఉండాలని కోరారు.ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు బానోత్ రవీందర్ నాయక్ మాట్లాడుతూ, ఇప్పటికైనా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్, అధికారులు తక్షణమే స్పందించి త్వరగా హిమగిరి కాలనీకి డ్రైనేజి వ్యవస్థ పనులు తక్షణమే ప్రారంభించాలని అధికారులను కోరారు.లేని పక్షంలో కాలనీ వాసులతో కమిషనర్ ,కలెక్టర్ కార్యాలయం, ముట్టడిస్తామని హెచ్చరించారు.హిమగిరి కాలనీ వాసులకు బీఎస్పీ పార్టీ, అండగా ఉండి తొందరగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయించేలా కృషి చేస్తామని, సమస్య శాశ్వతంగా పరిష్కారం అయ్యేంత వరకు అండగా ఉంటామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ అసెంబ్లీ ఇంచార్జ్ సుక్క దయానంద్,పీర్జాదిగూడా కార్పొరేషన్ అధ్యక్షులు ఇటికాల అంబేద్కర్, పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాలనలో కుంటుపడిన అభివృద్ధి

### గ్రామాల్లో రెండో రోజు జ్యోతుల నవీన్ పాద యాత్ర



**గోకవరం, డిసెంబర్ 20 (యదార్థవాది)** కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జ్యోతుల నవీన్ పాదయాత్ర జగ్గంపేట మండలంలో రెండవ రోజు అశేష జన స్పందనతో నరేంద్ర పట్నం బుర్రి సత్తిబాబు స్వగృహం నుండి బావరం, కాండ్రేగుల, గొల్లలగుంట సగర పేట వరకు సాగింది. సగర పేటలోని బీసీ నాయకులు బాలనాగు ఇంటి వద్ద రాత్రి బస చేసిన జ్యోతుల నవీన్ మాట్లాడుతూ ఈ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాలుగు సంవత్సరాల పరిపాలనలో నిరుద్యోగ సమస్య, అడ్డగోలుగా నిత్యవసర వస్తువుల ధరల పెంచివేత, మద్యపానం మాదకద్రవ్యాలతో యువత జీవితాలు నాశనం చేసిందన్నారు. కుంటుపడిన అభివృద్ధి, పట్టణాలు గ్రామాల్లో త్రాగునీటి సమస్య పెరిగిపోయాయన్నారు. ముఖ్యమంత్రి దగ్గర నుండి ఎమ్మెల్యే సామాన్య కార్యవర్గ వరకు అవినీతి చేయడం, మహిళలకు భద్రత లేకుండా పోవడం, విద్యుత్ సమస్యలు, దరిద్రమైన రోడ్లు, నిధుల దుర్వినియోగం, గిట్టుబాటు ధర లేక రైతులు వెలవెల, మూడు రాజధాని అంటూ తుగ్లక్ చర్యలు, నిలకలు లేని పరిపాలనతో ప్రజలు అసహ్యించు కుంటున్నారన్నారు. రాబోయే రోజులు తెలుగు దేశానివే అని జ్యోతుల నవీన్ అన్నారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, మంగరౌతు రామకృష్ణ, కోర్పు సాయి తేజ, నీలం శ్రీనివాస్, దేవరపల్లి మూర్తి, బస్వా చిన్న బాబు, పైడిపాల సూరిబాబు, బుర్రి సత్తిబాబు, బొల్లం రెడ్డి రామకృష్ణ, అనుకూల శ్రీకాంత్, జ్యోతుల సత్యమూర్తి, వెలిశెట్టి శ్రీనివాసరావు, రేఖ బుల్లి రాజు, సాంబత్తుల చంద్రశేఖర్, కాళ్ల దొంగబాబు, సుంకవిల్లి రాజు పాలచర్ల సత్యనారాయణ, తూము కుమార్, నకిరెడ్డి సూర్యవతి, ఉంగరాల గణేష్, ఎస్ బాబు, పోసిన ప్రసాద్, గుండా శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా.. అమరరాజా వ్యవస్థాపక దినోత్సవం



**తిరుపతి, డిసెంబర్ 20 (యదార్థవాది) :** అమరరాజా గ్రూప్ విభిన్న రంగాలలో వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తోన్న ఈ సంస్థ తమ 37వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పూర్తి ఆనందోత్సాహాలతో జరుపుకుంది. ఈ గ్రూప్లో మొట్టమొదటి సంస్థను 1985లో అమరరాజా పవర్ సిస్టమ్స్గా ప్రారంభించారు. ఇప్పుడు అది ఏడు కంపెనీలు, 16 వ్యాపారాలు 16వేల మంది ఉద్యోగులతో దేశమంతా వ్యాప్తి చెందింది. తమ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలలో భాగంగా ఈ గ్రూప్, ఎన్నో నూతన కార్యక్రమాలను ప్రకటించింది. ఇవన్నీ తాము కార్యకలాపాలు నిర్వహిస్తోన్న చోట కమ్యూనిటీలలో సానుకూల మార్పులను తీసుకురావాలనే సంస్థ లక్ష్యానికనుగుణంగా ఉన్నాయి. అమరరాజా గ్రూప్ చైర్మన్ కో ఫౌండర్ జయదేవ్ గల్లా మాట్లాడుతూ ఆవిష్కరణ, శ్రేష్ఠత, వ్యవస్థాపకత, అనుభవాలు బాధ్యత అనే కీలకమైన ఐదు విలువలపై ఆధారపడి ప్రతి సంవత్సరం ఈ ప్రాంతంలోని వ్యాపారవేత్తలు లేదా సంస్థలకు అవార్డులు అందజేయాలని నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఈ అవార్డులు నగదు బహుమతితో పాటుగా మా కంపెనీ సీనియర్ లీడర్ల మెంటార్షిప్తో వస్తాయి. తిరుపతి, చిత్తూరు జిల్లాలలోని కొన్ని ట్రాఫిక్ ఐలాండ్లు, కొన్ని బస్ షెల్టర్లను ఏర్పాటుచేయడం, వాటి నిర్వహణ భాధ్యత వారు తీసుకోబోతున్నట్లు ఆయన తెలిపారు. నిరుపేద వర్గాలకు చెందిన 10వ తరగతి 12వ తరగతి పరీక్షల్లో అత్యున్నత ప్రతిభ కనబరిచిన ప్రతిభావంతులైన విద్యార్థులకు ల్యాప్టాప్లను పంపిణి చేసారు. కంపెనీ పరిసర ప్రాంతాలలో, కంపెనీ నిత్యావసర కార్యక్రమాలలో సహాయ సహకారాలు అందిస్తున్న కొంతమందిని సత్కరించారు. అమరరాజా గ్రూప్ ద్వారా మరెన్నో ప్రతిష్టాత్మక నూతన వ్యాపార కార్యక్రమాలను ప్రకటించారు.ఈ వేడుకలలోఅమర రాజా చైర్మన్, కో ఫౌండర్, జయదేవ్ గల్లాతో పాటుగా ఫౌండర్ చైర్మన్ డాక్టర్ రామచంద్ర ఎన్ గల్లా, గల్లా అరుణ కుమారి, డాక్టర్ రమాదేవి గౌరినేని, హర్షవర్ధన్ గౌరినేని, విక్రమాదిత్య గౌరినేని ఉద్యోగులు పాల్గొన్నారు.

## మంత్రి మల్లన్న చేతుల మీదుగా క్రిస్మస్ కానుకలు



**మేడిపల్లి, డిసెంబర్ 20 (యదార్థవాది) :** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసిన క్రిస్మస్ కానుకలను మంగళవారం కార్మిక శాఖామంత్రి చామకూర మల్లారెడ్డి, మేయర్ సామల బుచ్చిరెడ్డి, చేతులమీదుగా క్రిస్టియన్ సోదర సోదరీమణులకు మున్సిపల్ కార్యాలయంలో పంపిణీ చేయడం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవిగౌడ్, కమిషనర్ పద్మజారాణి, కార్పొరేటర్లు, కో అప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## భగత్ టైల్స్ అండ్ టాప్స్ షాప్ ప్రారంభం



**మేడిపల్లి, డిసెంబర్ 19 (యదార్థవాది) :** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చెంగిచెర్ల ప్రధాన రహదారిపై డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి రవి గౌడ్, చేతుల మీదుగా భగత్ టైల్స్ అండ్ టాప్స్, నూతన మార్కెటింగ్ షాప్ ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మీ గౌడ్ మాట్లాడుతూ, చెంగిచెర్లలో హెూల్సేల్ రేట్లకు ఈ టైల్స్ షాప్ నిర్మించడం శుభ పరిణామం అన్నారు. ఎక్కడో బంజారాహిల్స్ నాగోల్లో ఉండే ఈ షాప్లు ఇప్పుడు బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిర్మించినందుకు, సంతోషంగా ఉందని తెలిపారు. లింగాల మహేందర్ మాట్లాడుతూ, చెంగిచెర్ల ప్రాంతంలో అనేక మార్బుల్ దుకాణాలు ఉన్నందున, క్యూ ట్టాన్ టైల్స్, ఫోర్. బై. సిక్స్.టైల్స్ ఇక్కడ అమ్మడం జరుగుతుందని తెలిపారు. డిప్యూటీ మేయర్ ఆశీర్వాదంతో కుటుంబ సభ్యుల సహాయ సహకారాలతో, తన కుమారుడు పేరు పై షాప్ నిర్మించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కొత్త రవి గౌడ్, కొత్త సాయి, లింగాల పద్మ, లింగాల గౌరయ్య, ఏ.రాములు, భగత్, మధు, భాగయ్య , సత్తయ్య, రాణి, రేణుక, సరూప, నవ్య, రవి, తదితరులు పాల్గొన్నారు.

## డైరీ ఆవిష్కరణ..



**నారాయణపేట, డిసెంబర్ 20 (యదార్థవాది) :** నారాయణపేట జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కె.వనజ ఆంజనేయులు గౌడ్ మక్తల్ మండలం మంతన్ గౌడ్ గ్రామంలో తన పొలంలో ఆయిల్ ఫామ్ (పామ్ ఆయిల్) తోటలో పామ్ ఆయిల్ మొక్కల పెంపకం గురించి టిఎస్ ఆయిల్ పేడ్ మక్తల్ మండలం ఫీల్డ్ ఆఫీసర్ మహమ్మద్ ఖదీర్ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా టి ఎస్ ఆయిల్ ఫెడ్ డైరీని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ ఈ డైరీలో ఆయిల్ ఫామ్ మొక్కలు ఏవిధంగా పెంచాలి, ఎప్పుడెప్పుడు ఎరువు వేయాలి, పురుగు మందులు ఎంత మోతాదులో వాడాలి, పామాయిల్ గెలలు ఎలా తీయాలి, మార్కెటింగ్ సదుపాయాలు, ఎంత లాభం వస్తుంది లాంటి మొత్తం వివరాలు ఎంతో చక్కగా మన తెలంగాణ ప్రభుత్వం వివరించడం జరిగిందని అన్నారు. ఈ విషయాలు పామ్ ఆయిల్ రైతులకు తెలియజేయాలని కోరారు.

## చిలుకా నగర్ లో క్రిస్మస్ సంబరాలు



**చిలుకా నగర్, డిసెంబర్ 20 (యదార్థవాది) :** క్రిస్మస్ సందర్భంగా చిలుకానగర్ చర్చి పాస్టర్లకు బిఎల్ఆర్ ట్రస్ట్ తరఫున బిఎల్ఆర్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల్ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు బండారి లక్ష్మా రెడ్డి మంగళవారం కానుకలను అందజేశారు. ఈ కార్యక్రమం చిలుకానగర్ డివిజన్ బి.ఆర్.ఎస్నాయకులు మాస.శేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బిఎల్ఆర్ ట్రస్ట్ చైర్మన్ బండారి లక్ష్మా రెడ్డి మాట్లాడుతూ క్రిస్మస్ అనగాకానుకలు, బహుమానాలకు పర్వదినమని, జీసస్ సూచించిన బాటలో నడుచుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా చిలుక నగర్ పాస్టర్ల అధ్యక్షులు జేమ్స్ రాజు పాస్టర్ల బృందం ట్రస్ట్ చైర్మన్ లక్ష్మారెడ్డి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.అనంతరం లక్ష్మారెడ్డి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చిల్కానగర్ డివిజన్ బిఆర్ఎస్ నాయకులు మాస శేఖర్, చిల్కానగర్ పాస్టర్ల సంఘం అధ్యక్షులు జేమ్స్ రాజ్, సెక్రటరీ పీటర్ పాల్ అధిక సంఖ్యలో పాస్టర్లు పాల్గొన్నారు.

## ఫార్మా బస్సు ఢీకొని బాలుడు మృతి



**విశాఖపట్నం, డిసెంబర్ 20 (యదార్థవాది) :** గాజువాక నియోజకవర్గం పరిధిలో మంగళవారం పెను ప్రమాదం సంభవించి ఓ బాలుడు మృతి చెందాడు. స్టీల్ ప్లాంట్ స్కూల్లో నాలుగవ తరగతి చదువుతున్న ముక్కుపచ్చలారని బాలుడిని ఇందిరా పార్క్ వద్ద బస్సు రూపంలో మృత్యువు కబళించింది. స్టీల్ ప్లాంట్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అదే రోడ్లో ప్రయాణిస్తున్న ప్రయాణికులు, తల్లిదండ్రులు శోకసముద్రంలో మునిగిపోయారు. ఉక్కునగరంలో ఫార్మ బస్సులు ప్రవేశంపై రోడ్డుపై ఉద్యోగులు ఆందోళనచేశారు.ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ ఫార్మాబస్సులు వేగంగా ఒకదానికొకటి పోటా పోటీగా నడుపుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని,దీనిపై సంబంధిత అధికారులు యాజమాన్యాలు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.



## కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**పినపాక, డిసెంబర్ 20 (యదార్థవాది) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం, ఇ బయ్యారం క్రాస్ రోడ్ గల శ్రీరామ్ హాస్పిటల్ లో మంగళవారం పినపాక మండలం పెరిక సంఘం అధ్యక్షులు కటకం గణేష్ ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే రేగా కాంతారావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పినపాక మండల అధ్యక్షులు మాట్లాడుతూ నియోజకవర్గంలో పెరిక సంఘ భవనానికి 50 లక్షల రూపాయలు మంజూరు చేయడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న రోజుల్లో పెరిక సంఘం అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పినపాక మండల పెరికకుల గౌరవాధ్యక్షులు ఎగ్గడి రాజయ్య, మణుగూరు మండల పెరిక సంఘ అధ్యక్షులు చిట్టి మల్లేష్, బొలిశెట్టి ప్రభాకర్, బెదద సురేందర్, సాయిని సమ్మయ్య, సత్యం, ఉగ్గె నరేష్, బత్తుల రాజు, నంద, ప్రశాంత్, ఎగ్గడి సత్యం, శ్రీరామ్ మూర్తి, మల్లయ్య, నాగేశ్వరరావు, రాజయ్య, అనిల్ కుమార్, హనుమంతరావు, కందిమల్ల నరసింహారావు, ఆకుల హుస్సేన్, బుస్సీ శ్రీనివాస్, అచ్చ మధు, ప్రశాంత్, మారత ఉప్పలయ్య, కన్నె రమేష్ నట్టి శంకరయ్య, కంటెం వెంకన్న, బెదద నరేందర్, ఆకిరెడ్డి శంకర్ బియ్యాల మురళి, అత్తె లక్ష్మణ్ పెరిక కులస్తులు పాల్గొన్నారు.

## విద్యావైజ్ఞానిక ప్రదర్శన..



**నారాయణపేట, డిసెంబర్ 20 (యదార్థవాది) :** నారాయణపేట జిల్లా ఉట్కూరు మండలం పులిమామిడి గ్రామంలో మంగళవారం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో గణితమేళ, విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ప్రదర్శనలు, ఫుడ్ ఫెస్టివల్ అద్భుతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా వారి నైపుణ్యాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిన్న సూరయ్య గౌడ్, గ్రామ పెద్దలు దుబాయ్ చెన్నయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.చంద్రశేఖరయ్య, ప్రభావతి, సంజన ,నర్మద, వినయేంద్ర వర్మ, కోట్ల శ్రీనివాసులు, రమణారావు, ప్రతాప్, నరేష్ కుమార్, బి.శ్రీనివాసులు, రాములు,రవీందర్ రెడ్డి,శివలీల, సంగీత తదితరులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించి అభినందించారు.

## క్రిస్టియన్లకు కానుకల పంపిణీ



**తూప్రాన్, డిసెంబర్ 20 (యదార్థవాది) :** తూప్రాన్ మున్సిపల్ పరిధి లోని రీజనల్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఐక్య క్రిస్మస్ వేడుకలకు మంగళవారం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణా ప్రభుత్వం క్రిస్టియన్ల కోసం క్రిస్మస్ కానుకల పంపిణీని ప్రభుత్వం ఏర్పడిన మొదటి నుండి ఇప్పటి వరకు నిర్విరామంగా కొనసాగిస్తుంద న్నారు. కేసీఆర్ లౌకికవాది అని పేర్కొన్నారు. అనంతరం క్రిస్మస్ కేక్ కటింగ్ చేశారు. పాస్టర్లు సి ఎస్ ఐ.చర్చి ఇంచార్జ్ పి.వసంత కుమార్, స్వామి దాస్, సామెల్ రాజులు తూప్రాన్ పట్టణ ప్రజలు ఆయురారో గ్యాలతో వుండాలని ప్రత్యేక ప్రార్థనలతో ప్రభువుని వేడుకొన్నారు. దేవుని ఆశీర్వాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దుర్గా రెడ్డి, బొంది వెంకట్ గౌడ్, పార్టీ మండల అధ్యక్షులు బాబుల్ రెడ్డి, పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ మోజెస్ న్యూటన్, వైస్ ప్రెసిడెంట్ పాస్టర్ రాజ్ కుమార్, పాస్టర్ సాల్మాన్ రాజ్, మున్సిపల్ పరిధిలోని పాస్టర్లు, యేసు సేవకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎంపీ అరవింద్‌కు మోడీ తెలంగాణలో కమల వికాసం పై దిశా నిర్దేశం



**నిజామాబాద్, డిసెంబర్20 (యదార్థవాది) :** ప్రధాని శ్రీ నరేంద్ర మోడీతో తెలంగాణాపై సవివరంగా చర్చించే అవకాశంతో పాటు, రాష్ట్రంలో అనివార్యమైన 'కమల వికాసం' పై దిశ-నిర్దేశం కూడా లభించింది. గౌరవనీయులైన ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీని న్యూ ఢిల్లీలోని ఆయన కార్యాలయంలో మంగళవారం రోజు కలవడం విశేషం. తెలంగాణా దృష్టాంతంలో, పరిపాలన మరియు రాజకీయాలపై లోతైన చర్చల తర్వాత, గౌరవనీయులైన PM 2023 & 24 కోసం 'డబుల్ ఇంజిన్ సర్కార్' టాస్క్‌ను మరింత ముందుకు తీసుకెళ్లడంపై నిజామాబాద్ ఎంపీ అరవింద్ ధర్మపురికి దిశానిర్దేశం చేశారు.ఒక దృఢమైన బిజెపి కార్యకర్తగా, గౌరవనీయులైన ప్రధానమంత్రి యొక్క అవిభక్త శ్రద్ధతో తెలంగాణలో భారతీయ జనతా పార్టీ వచ్చే ఎన్నికలలో విజయం సాధించడంలో ముమ్మర ప్రయత్నాలు చేస్తామని నిజామాబాద్ ఎంపీ అరవింద్ ధర్మపురి తెలిపారు.

PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, Printed at MEGHA Printers, H.No.11-52, Indira Nagar, Siddipet - 502 103. E-mail: yaadharthavaadhi@gmail.com
TEL TEL No.: 02022 # 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502 103. PUBLISHED FROM: HO # 1-3-183/40/46/29, GANDHI NAGAR, HYDERABAD - 500 080.